బి.వి. రమణారావు

# శాపవిమోచనం

నాగార్జునసాగర్ దిగువ కాలవ తవ్వే సమయంలో దొరికిన తాళ పత్రాల్లో వున్నగాధ యిది. ఇది ఏ కాలంనాటిదీ ఏ మహర్షి రాసింది అన్న విషయాలు యింకా చరిత్రకారులు యిదమిద్ధమని తేల్చలేదు. వ్యాసుడు రాసిన అష్టాదశ పురాణాల్లోనూ యిది లేదు కనక, దరిమిలా దివ్యదృష్టితో లోకాంతర విశేషాలు చూడగలిగిన ఏ మహర్షో రాసివుండాలి. సుదీర్ఘమైన ఈ పురాణగాధను అతిక్లుప్తంగా మనవిచేస్తాను. ఇది సప్తస్కంధసమన్వితం.

## 1. అపరలోక ఆవిర్భావం

కృతయుగంలో ధర్మం నాలుగు పాదాల మీద, త్రేతాయుగంలో మూడు పాదాలమీద, ద్వాపరయుగంలో రెండు పాదాలమీద కలియుగంలో ఒంటి పాదంమీద నడుస్తుందని శాస్త్రాల్లో సూచించబడింది. కాని వర్తమాన కాలంలో ధర్మం స్తంభించిపోయింది. దానికి తార్కాణంగా కృతయుగంలో స్వర్గంలో జనాభా అయిదువందలకోట్లు వుంటే నరకంలో ఏభై కోట్లు వుండేది. ధర్మగ్లాని దినదినాభివృద్ధి కావడంతో ప్రస్తుతం నరకంలో జనాభా అయిదువందల నలభయ్యారుకోట్లు వుంటే స్వర్గంలో నాలుగుకోట్లమంది వున్నారు. ఇందు మించు వాళ్ళందరూ దేవగంధర్వ కిన్నెరకింపురుషాదులే. ఎక్కడో నూటికీ కోటికీ ఒకళ్ళో యిదరో స్వర్గంలో ప్రవేశిస్తున్నారు.

నరకంలో జనాభా యీవిధంగా విపరీతంగా పెరిగిపోవడంతో అక్కడ యమయాతనలుపడే ప్రజానీకంతోబాటు పాలనా యంత్రాంగానికి కూడా గాలి, నీరు, వెలుతురూ కరువయ్యేయి. క్షీరసాగరంలో శేషతల్పంమీద యోగనిద్రలో గుర్రెట్టిపడుకున్న విష్ణుమూర్తి దగ్గిరకి దేవత లందరూ వెళ్ళి ఆర్తనాదాలతో మేల్కొల్పి ఈ సమస్యకేదైనా పరిష్కారమార్గం కల్పించవలసిందని మొరెట్టుకున్నారు. బృహస్పతిని పిలిచి ఏంచేస్తే బాగుంటుందని విష్ణుమూర్తి అడిగేడు.

"ప్రభూ! భూలోకంలో పాపంచెయ్యని వాళ్ళెవరూ వుండరు. వృత్తి వ్యాపారాల్లోకాని, ఉద్యోగాధికారాల్లోకాని, రాజకీయరంగంలో కాని ఏదోవిధమైన అవినీతికి, దుర్మార్గానికి, ద్వేషానికీ పాల్పడనివాళ్ళుండరు. ఖూనీలు దౌర్జన్యాలు దొంగతనాలు. మోసాలు చేసే వాళ్ళతోబాటు వీళ్ళకీ నరకంలో బాధలుతప్పవు. ఇది యుగయుగాలుగా వొస్తున్నదే...." అన్నాడు బృహస్పతి.

"ఆ రూల్సు మార్చడానికి వీల్లేదు" అన్నాడు విష్ణుమూర్తి విసుగ్గా.

"చిత్తంస్వామీ! అది మార్చక్కర్లేదు. కలియుగం ఉత్తరార్ధంలో కట్నాలూ, లాంఛనాలు అంటూ పెళ్ళికి స్త్రీలను పీడించడం. పెళ్ళి చేసుకుంటానని దగాచెయ్యడం, పెళ్ళాడి భార్యల్ని హింసపెట్టడంలాంటి ఘోర పాపాలు చెయ్యడం పురుషులకి పరిపాటయిపోయింది. ఈ బాపతు జనాభా నరకంలో ఏభై శాతం వున్నారు. వాళ్ళకొక ప్రత్యేకమైన లోకం సృష్టించి వాళ్ళని తగురీతిగా శిక్షించినట్లయితే నరకంలో జనాభా తగుతుంది. మరి స్వామి ఆజ్ఞ" అన్నాడు బృహస్పతి వినయంగా.

"త్రిశంకు స్వర్గానికి కాస్త ఇవుతలగా అపర భూలోకాన్ని సృష్టించి అలాంటి మొగాళ్ళకి బుద్ధిచెప్పండి" అంటూ ఆవలించి మళ్ళీ యోగ నిద్రలోకి విష్ణుమూర్తి జారుకున్నాడు.

## 2. పరిణయస్కంధం

"అదిగో మా అమ్మాయి" అనడంతో సోఫాలో కూర్చున్న రంగనాథం, సుధాకర్, లత లేచి నిలబడి మేడ మెట్లమీదనుంచి దిగుతూ ఠీవిగా బ్లౌజు బటన్స్ పెట్టుకుంటూ వొస్తున్న స్వర్ణవైపు దృష్టి మళ్ళించేరు." ఎంతచక్కని అమ్మాయి" అనుకున్నారందరూ, కోరస్‌లో.

"ఇతనే మా స్నేహితుడు రంగనాథం. ఇతను వాళ్ళబ్బాయి సుధాకర్. ఈ అమ్మాయి సుధాకర్ చెల్లెలు లత" అంటూ స్వర్ణ తండ్రి అందరినీ పరిచయంచేసేడు. అందరూ కూర్చున్నారు.

"ఎంతవరకూ చదువుకున్నాడబ్బాయి?" అని అడిగింది స్వర్ణ.

"చెప్పు సిగ్గుపడతావేం" అని విశ్వేశ్వర్రావనడంతో సుధాకర్‌కి సిగ్గు మరింత ముంచుకొచ్చి, మరింత తలదించుకున్నాడు.


"ఏమిటో బావగారూ, ఎంత గ్రాడ్యుయేటయినా మా పాతకాలం సాంప్రదాయం వాడిలో జీర్ణించుకుపోయింది. ఆడవాళ్ళముందు వాడి నోరు పెగల్దు. చచ్చి స్వర్గాన్నున్న మా ఆవిడ గారు" ఏరా రంగీ సుధకీకూడా నీ పోలికే వొచ్చింది" అనేవారు. ఎంత చదువుకున్నా ఆడవాళ్ళముందు వాడికి నోరు పెగల్దు. ఇంతెందుకు! యిన్నేళ్ళొచ్చినా ఆడతోడు లేందే ఒక్కడూ సినిమాకెళ్ళలేదు. కూడా మా లత వుండవల్సిందే" అన్నాడు రంగనాథం.

"మొగాడికిసిగ్గే సింగారం అన్నారు పెద్దలు" అన్నాడు విశ్వేశ్వర్రావు.

"అబ్బాయికి సంగీతం, డాన్సులాంటివేమైనా వొచ్చా?" అడిగింది స్వర్ణ.

"మీకు తెలియందేముంది బావగారూ!

నారద మునీంద్రా! మీరు సినిమా తీస్తానంటే వేషం వెయ్యడానికి సిద్ధంగా వున్నాను. నాతో నటించడానికి, మీకు చేతకాకపోతే నా ఆరాధ్య దేవతయైన స్వర్ణని తీసుకురండి. లేదా సర్వవిధంగా మోసం చెయ్యడానికి వొచ్చిన ఈ వేషంతో భూలోకం సినిమాల్లో నటించండి.



మాది ఆడదిక్కులేని సంసారం. ఇంట్లో పని పాట్లు నేర్పించేను. మా ఆవిడగారు బాగుంటే పిల్లాడి అచ్చటా ముచ్చటా తీర్చేవారు. వారి దారిన వారు వెళ్ళిపోయేరు. అత చేతికందొచ్చే వరకూ...." అంటూ కంటతడి పెట్టేడు రంగ నాధం

"ఊరుకో పాపం! మొగాడివైనా శాయ శక్తులా సంసారాన్నిదుక్కొచ్చేవు. అమ్మాయి చేతికందొచ్చిందంటే తల్లికిమించిన ప్రయోజకు రాలవుతుంది. ఇంకెంతకాలం ఇంజనీరింగు మూడోయేడు చదువుతుందికదా." అన్నాడు విశ్వేశ్వర్రావు వోదార్పుగా.

"బియ్యే పేసయిందికదా. ఏమైనా పై చదువులు చదవాలనుకుంటుందా?" అడిగింది స్వర్ణ.

"వీడుద్యోగంచెయ్యాలా వూళ్ళేలాలా! పెళ్ళి చేసి ఓ అమ్మ చేతిలో పెట్టేవరకేకదా యీ చదువు!" అన్నాడు రంగనాధం.

"వూరికే అడిగిందోయ్. ఇప్పుడిప్పుడేకదా మొగాళ్ళు చదువుకోడం. మనరోజుల్లో మొగాడికి దాకలిపదు రాసుకోగలిగితే అదే గొప్ప" అన్నాడు విశ్వేశ్వర్రావు.

"స్పోర్ట్స్ గేమ్సులోకాని ప్రవేశముందా" అని స్వర్ణ సిగ్గుతో తలవొంచుకుని కూర్చున్న సుధాకర్ కేసి చూసి నవ్వుతూ అడిగింది.

"ఏమిటా మూగనోము! మాటలుకూడా రావనుకుంటారు. జవాబుచెప్పు" తండి రంగనాధం గదమాయించేడు

"ప్రవేశంలేదు. అభిరుచుంది. రన్నింగ్ కామెంట్రీ వింటాను" అన్నాడు సుధాకర్.

"ఏవో గేమ్స్ ఆడతాననేవాణ్ణి. నేనేవొద్దనీ వాణ్ణి. ఇప్పుడు రోజులెలాగున్నాయో మీకు తెలీందేముంది! వెళ్ళొచ్చిన మొగాడు కాలేజి నుంచి యింటికి రావడానికి అరగంటాలీశమైతే గుండెలు దడదడలాడతాయి. ఎక్కడచూసినా పోకిరీముండలు కాస్త ఎర్రగా బుర్రగావున్న మొగపిల్లాడు వొంటరిగా కనబడితే వెంట బడటం, అల్లరిచెయ్యడం మీకు తెలియంది కాదు. నేనా మొగాణ్ణి. ఎక్కడ ఎలాంటి అల్లర్ల పాలవుతాడోనని నేనే ఆటలకీ పాటలకీ వెళ్ళనివ్వలేదు" అని సర్దిచెప్పేడు రంగనాధం.

స్వర్ణ మంచి ముహూర్తాన సుధాకర్‌కి మూడు ముళ్ళూ వేసింది. స్వర్ణ కారు డ్రైవ్ చేసుకుంటూ పక్కన తనని కూర్చోబెట్టుకు వెడుతుంటే ఆనంద తన్మయత్వంలో వుండేవాడు సుధాకర్. ఎంతో అన్యోన్య దాంపత్యమని మురిసిపోయేరు వియ్యంకులిద్దరూ. ఓ సారి మొగాడు స్కూటర్ డ్రైవ్ చెయ్యడం చూసి సుధాకర్ ఆశ్చర్యపోతూంటే "మొగాళ్లు స్కూటర్ డ్రైవ్ చెయ్యడమే కాదు, నాతో క్లబ్బుకొస్తే చూద్దువుగాని, భార్యలవెంట వచ్చి పేకాడతారు, సిగరెట్లు కాలుస్తారు" తాగుతారు.




అని స్వర్ణ అంటుంటే "ఛీపాడు" అన్నాడు సతీవ్రతుడైన సుధాకర్. తన చెక్కిలిని సుతారంగా స్వర్ణ భుజానికానించి.

స్వర్ణ ఆప్యాయంగా పక్కకి తలవంచి సిగరెట్ పొగ సుధాకర్ మొహం మీదకి ఊదింది. "అబ్బ! ఏం సిగరెట్లు కాల్చడం బాబూ! ఒకటే వాసన"! అన్నాడు సుధాకర్ పొగ చేత్తో పక్కలికి విసురుతూ. "ఇదేం ఆడవాసన" అంది స్వర్ణ సుధాకర్ నడుం చుట్టూ చెయ్యివేసి తనవైపు లాక్కుంటూ.

మరోసారి సినీమా పోస్టర్లను గురించి విమర్శిస్తూ "ఛీ! ఈ సినిమాల్లో యాక్ట్ చేసే మొగాళ్ళకెంత సిగ్గులేదో వొళ్ళలా ప్రదర్శించడానికి" అన్న సుధాకర్ బుగ్గమీద చిటికేస్తూ "సెక్సపీలంటే అదే డార్లింగ్. ఈ పైజమా లాల్చీ తీసేసి పీకట్ బనీన్‌తోనూ అండర్ వేర్‌తోనూ చెర్లో స్నానం చేసి బయట కొస్తున్నపుడు ఫొటో"....అని స్వర్ణంటుంటే "ఛీ వూరుకోండి" అంటూ సుధాకర్ స్వర్ణనోటిని చేత్తో మూసేడు.

అందం, ఐశ్వర్యం, ఆరోగ్యం వొదాన్యాలలో సుధాకర్ స్వర్ణలు ఒకళ్ళనొకళ్ళు తీసిపోని అపురూప అన్యోన్య దాంపత్యం అయితే అప్పుడప్పుడు క్లబ్బు. పేకాట తాగుడు వరదాలో స్వర్ణ రాత్రిళ్ళు ఇంటికి ఆలస్యంగా వచ్చేది.

ఓ రోజున మరికాస్త ఆలస్యమైందేమో ఉక్రోషం పట్టలేక సుధాకర్ "రాత్రిళ్ళు మీరొచ్చేవరకు ఇంట్లో దిక్కు దిక్కుమంటూ వొంటరిగా వుండడానికి భయమేసి చస్తున్నానండి" అంటూ కంట తడిపెట్టేడు.





**ఎంగ్ ఏజ్**

"మీ ఆఫీస్‌ఫోన్ ఎప్పుడూ 'ఎంగేజ్'గానే వుంటుందేం?" గుర్నాధాన్ని అడిగింది అతని భార్య.

"మా ఆఫీస్‌లో 'ఎంగ్ ఏజ్' వాళ్ళు ఎక్కువ. అందుకని..." జవాబిచ్చాడు చటుక్కున గుర్నాధం.

—ఎమ్. ఎస్. వి. దేవేందర్ (విజయవాడ)

"ఛ! ఛ! భయమెందుకు" అంటూ బుజ్జగించబోయింది స్వర్ణ

"మీకేం మీరలాగే అంటారు. పక్క వాటాలో వున్న వసుంధర తాగొచ్చి రోజూ రాత్రిళ్ళు గుండెలు బాదుకుంటుంది. ఆ ఏడుపులు అరుపులూ వినలేక చస్తున్నాను. ఆవిడతో తనింక కాపురం చెయ్యలేనని తనే నుయ్యో గొయ్యో చూసుకుంటానని ప్రభాకరం రోజూ మధ్యాహ్నం మనింటికొచ్చి ఒకటే గోల" అన్నాడు సుధాకర్.

వసుంధర తాగడం మానదు. తన్నడం మానదు. ప్రభాకరం చస్తానని బెదిరించడం మానడు, చావడు. అవిణ్ణి విడిచి పెట్టిపోలేడు. ఇది అంతులేని కథ డార్లింగ్. ఇది నూటికి తొంభై ఇళ్ళల్లో జరిగే భాగోతమే. ఈ లోకం తీరే ఇంత. మనం భయపడి బాధపడి లాభం లేదు అని బోధించింది స్వర్ణ

"రాత్రిళ్ళు కిటికీలోంచి నాకేసి అదోలా చూస్తుందండీ ఆవిడ. అసలే తాగొస్తుంది. నా వొక్కడినీ వుంటాను. భయంగా వుంటుందండి" అన్నాడు సుధాకర్.

"ఆవిడేమైనా వెర్రి వెర్రి వేషాలేస్తే ఒళ్ళు హూనం చెయ్యమని మన గూర్ఖా వాచ్‌మన్‌కి చెప్తాను. ఈసారి ఆ వసుంధర వాళ్ళింట్లో మరీ అల్లరిచేస్తే పోలీస్ స్టేషన్‌కి టెలిఫోన్ చెయ్యి. ఇన్‌స్పెక్టర్ సుబ్బలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ మంగతాయారో నిమిషాలమీదొస్తారు. వాళ్ళకి కూడా నేను టెలిఫోన్ చేసి చెప్తాను" అందే కాని స్వర్ణ తను పెందరాళే ఇంటికొస్తానని హామీ ఇవ్వలేదు. ఇంకా దిక్కుమొహం పెట్టుకున్న సుధాకర్ ఏం ప్రామిస్ చెయ్యమంటాడో అని తటపటాయిస్తూ "చెప్పడం మరిచిపోయేను. గుడ్‌న్యూస్. 'మొగలోకం' సంపాదకురాలు వీరనాగమ్మని కలుసుకున్నాను. నువ్వు రాసిన నవల గురించి చెప్పేను. తప్పకుండా సీరియల్‌గా వేస్తానని చెప్పి పంపమంది. నా చేతిలో వుంది. రేపు రాత్రి క్లబ్‌లో కలుసుకున్నప్పుడు స్వయంగా మేనుస్క్రిప్ట్ నేనే ఇస్తాను" అంటూ ఓ రహస్యం వేసింది స్వర్ణ. దాంతో సంతోషంతో స్వర్ణ కౌగిలిలో సుధాకర్ మైనంముద్దయిపోయేడు.

## 3. తపః ప్రభావం

కథ ఇంతటితో ఎందుకాగిపోలేదంటే హటాత్తుగా కారేక్సిడెంట్లో స్వర్ణ స్వర్గస్తురాలైంది. ముప్ఫయివేలు కట్నంపోసి మురిసిపోతూ చేసిన పెళ్ళి మూణ్ణాళ్ళ ముచ్చటయిందని రంగనాధం బోరున ఏడ్చాడు. సుధాకర్ మూడురోజులు కోమాలో వున్నాడు. ఆతర్వాత కూడా మామూలు మనిషవ్వలేదు. కాస్త తేరుకున్నాక. ఈ రోజుల్లో మగాడు రెండో పెళ్ళి చేసుకోవటం అక్కడా అక్కడా వింటున్నాం. చిన్న వయస్సు అపురూపమైన అందగాడు. పిల్లాజల్లా కలగలేదు. అంచేత అవసరమైతే మరో ఇంత కట్నం పోసయినా సరే రెండో పెళ్ళి చెయ్యడానికి రంగనాధం శతవిధాలా ప్రయత్నించేడు. పోనీ వుద్యోగం చేసుకోమన్నాడు. సనేమిరా దేనికీ వొప్పుకోలేదు. నా స్వర్ణాన్ని నాకు భగవంతుడు మారంచేసేదు బొందితోటే స్వర్గానికెళ్ళి తను స్వర్ణతో అక్కడ కాపురం చేస్తానని సుధాకర్ పట్టుదలతో తపస్సు ప్రారంభించేడు.

రోజులు గడుస్తున్న కొద్దీ అతని తపోదీక్ష పెరిగిపోసాగింది. కొన్నాళ్ళకి ఆ కఠోర తపస్సు ధాటికి తట్టుకోలేక చతుర్దశ భువనాలూ కంపించేయి. అప్పటికే సుధాకర్ తొమ్మిది టన్నుల తపోఫలాన్ని సంపాదించేడు. పది టన్నులు పూర్తయితే ఇంద్ర పదవి లభిస్తుంది. పదవి పోవడం ఖాయం అని తెలిసిన ముఖ్యమంత్రిలాగా భయభ్రాంతుడై ఇంద్రుడు ఏదో విధంగా చక్రం అడ్డం వెయ్యమని నారదుణ్ణి ఆశ్రయించేడు.

నారదుడు సినిమా ప్రొడ్యూసర్ వేషంలో వొచ్చి "నాయనా ఇంతటి ఆత్మాహుతి నీకు తగదు. మళ్ళీ పెళ్ళాడనన్నావు. ఉద్యోగం వొద్దన్నావు. బొందితో స్వర్గానికెళ్ళాలంటూ చిక్కి శల్యమవుతున్నావు. మీ అద్భుతదాంపత్యాన్నే కథా వస్తువుగా ఓ ఫిలిం తీద్దామనుకుని నిన్నందులో నటించమందామని గంపెడాశతో వొచ్చేను" అన్నాడు.

తపః ప్రభావంతో అతని నిజరూపం తెలుసుకుని "నారద మునీంద్రా! మీరు సినిమా తీస్తానంటే వేషం వెయ్యడానికి సిద్ధంగా వున్నాను. నాతో నటించడానికి, మీకు చేతనయితే నా ఆరాధ్య దేవతయిన స్వర్ణని తీసుకురండి. లేదా నన్నీ విధంగా మోసం చెయ్యడానికి వొచ్చిన ఈ వేషాన్ని సార్థకం చేసుకుంటూ భూలోకంలో మీరు సినిమాల్లో నటించుగాక" అంటూ శపించేడు సుధాకర్. ఆ శపించడంలో తన తపశ్శక్తిని కొంత కోల్పోతూ.




నాగదుడుతంబుగా చంకనెట్టుకునిదేవేంద్రుడి దగ్గిరకెళ్ళి "పుణ్యాని కెడితె పాపం ఎదురై వట్టు నీకుపకారం చెయ్యబోతె నాకు శాపం దెబ్బ తగిలింది" అంటూ వాపోయాడు.

"ఈశ్వరాజ్ఞ! ఏం జరిగినా లోక కల్యాణం కోసమేకదా. మొత్తంమీద తపః ప్రభావభారం కొంతతగ్గింది. నాకు ఊపిరాడుతుంది. ఇంతకీ కర్తవ్యం ఆలోచించండి" అన్నాడు ఇంద్రుడు.

"స్వర్ణరూపం తప్ప అన్య సుందరీ మణు లెవరూ ఆతడిని ఆకర్షించలేరు. సుధాకరుడికిది తపో భంగం కలగాలంటే స్వర్ణ అవర భూ లోకంలోకి అవరోహించాలి" అన్నాడు నారదుడు.


డా॥ పి. వి. కె. రావ్, B.A.

వైద్యవిద్వాన్, వైద్యాలంకార, సెక్స్ స్పెషలిస్టు,

వివాహము వాయిదా వేయనవసరములేదు.



శాస్త్రప్రయోగం సరము బలహీనత, శీఘ్రస్కలన ములకు ఆయుర్వేదచికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్.

టి. బి. రోడ్, 700-తెనాలి

ఫోన్ : 10 10.

Suvarna Agencies Vijayawada



మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో విరామించిన సోదరీమణులు అనేకులు మా వలన సంతానవతులు. ఇది యోగశాస్త్ర [illegible] గలవు. [illegible] వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

[illegible] తెనాలి-2. | 2వ లైను, [illegible] విజయవాడ-


"అదెలా సాధ్యం! స్వర్ణలోకంలో వున్న స్వర్ణ ఆలోకంలో కెళమంటే వెడుతుందా ఆ బంధాలు ఆ జ్ఞాపకాలు ఆ కాయం కాలి పోవడంతో సరికదా. తొల్లి అభిమన్యుడు స్వర్గస్థుడయ్యేక తండ్రి అయిన అర్జునుణ్ణే [illegible] వాలు పట్టలేక పోయేడు కదా" అన్నాడు ఇంద్రుడు, వజ్రాయుధంతో గోళ్ళు కత్తిరించుకుంటూ.

"స్వర్ణ కాకపోతే స్వర్ణరూపంలో మరెవరైనా.... నారాయణ, నారాయణ" అంటూ నారదుడు గగన మార్గం పట్టేడు.

## 4 ఇంద్ర వైభవం

అది స్వర్గం. ఇంద్రుడు శచీదేవీ తమ ముప్ఫయిరెండు లక్షల నలభయ్యారు వేల ఏభయ్యో వివాహ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు దీపావళినాటి రాత్రి ఏబిడ్స్ రోడ్ లాగ రంగు రంగు దీప కాంతులతో స్వర్గసీమంతా దేదీప్యమానంగా వెలిగిపోతోంది. అంతటా ఆనందం తాండ విస్తోంది. నాటి సాయంత్రం మహేంద్ర భవనంలోని వినోదాలయంలో తరగతి వారీగా కూర్చున్న దేవగంధర్వ కిన్నెర కింపురుషులు ఆకాశ వీధిలో ప్రదర్శించబడటకు ఏర్పాటు చేయబడ చలనచిత్రం దర్శించటానికి సిద్ధంగా వున్నారు.

మరో క్షణంలో ప్రదర్శన ప్రారంభమవు తుందనగా నారద మహాముని భూలోకసంచారం పూర్తి చేసుకుని, సభా సదులకెదురుగా ఆకాశ మార్గాన అరుగుదెంచి ఆ పుణ్యదంపతుల ముందు నిలిచి తన శుభాకాంక్షలనందచేశాడు. తర్వాత సంచీలోంచి ఒక్కొక్క పేకట్టే తీసి దేవేంద్రుడి హస్తములందుంచుతుండగా ఏమిటి మహానుభావా! ఈ అపురూప కానుకలు!" అడిగేడు నారదుడు.

ఊరకరారు మహాత్ములు. మళ్ళీ ఏదో చిచ్చు రగిల్చి పని కల్పించడానికొచ్చుంటారు" అంది శచీదేవి.

"నారాయణ్ణారాయణ! ఈ శుభసమయంలో భూలోకవాసులు భక్తితో పంపిన కానుకలు సమర్పించుటానికి నేవాస్తే ఇదా అతిథి సత్కారం. ఇది వీర సైనుల గ్రోలే 'శివ్వాస్ రీగల్'. ఇది వైజ్ఞానికుల తమ అభినందన చిహ్నంగా పంపిన 'రోయల్ శల్యూట్' ఈ విస్కీ అనబడు సోమరస సదృశము లైన మధు కలశములు. పంచ కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాలు, పంచప్రాణాలు-వీటికి సాంకేతికముగా వెలసిన 555 సిగరెట్లు అనబడే ఈ పేకట్టు ధూమ సుధా సాధనం. భూలోకవాసులు తమ వైజ్ఞాన ప్రగతి, చంద్రమండల యాత్ర, చలనచిత్ర సంచలన వైభవం తెలియచేయు ఈ మూడు ఫిల్ము రీళూ, ఈనాటి కార్యక్రమానికి ఉపయోగ పడతాయని పంపేరు" అన్నాడు నారదుడు సంచీ భుజాన్ని వేసుకుంటూ.

నారద మహాముని సముచితాసనమున ఉపవిష్టుడైన పిదప ఇంద్రుని సంకల్పానుసారం గగన వీధుల మేఘములు తొలగిపోయి చతుర్భుజాకారంలో రంగురంగుల నింగి తొంగి చూసింది. ఆ రంగోళీ ఆచ్ఛాదం అదృశ్యం కాగానే హిమగిరిసానువులు ప్రత్యక్షమయ్యేయి. తర్వాత ప్రవరాఖ్యుడు వరూధిని తాలూకు ప్రణయగాధ కన్నులకు వీనులకు విందు కలిగించింది. ఆ తర్వాత నారద మునీంద్రుడు తెచ్చిన ఫిల్ము రీళ్ళు కూడా ఇంద్రుని సంకల్ప శక్తిచేత ప్రదర్శించబడ్డాయి. ఎంత ఘాటు ప్రేమ! ఎంతటి ఘన విజయం! ఎంత ఘోర కలి అంటూ ఆ ఫిల్ములను గురించి ఎవరికి తోచిన విమర్శలు వాళ్ళు చేస్తూ లేచేరు.

తిలోత్తమ మాత్రం కూర్చొన్న చోటు నుంచి లేవకపోవడంచూసి, నిద్రపోతుందేమోనని, మేనక, ఊర్వసి చెరో జబ్బా పట్టుకుని లేవదీయబోయి, ఆమె ముఖంలో ఆనంద రేఖలు గమనించి, పారవశ్యంలో మూర్ఛపోయిందని గ్రహించి, ఎందుకైనా మంచిదని ధన్వంత్రిని తీసుకురమ్మని ఓ గంధర్వుణ్ణి పంపేరు.



ఇప్పటికీ....

"మా నాన్న ఎప్పుడో చనిపోయినా ఇప్పటికీ ఆయన పేరు చెబితే చాలు వూళ్ళో వాళ్ళంతా ఘొల్లుమంటూ ఏడ్చేస్తారు సింహాద్రి, అప్పలకొండతో అన్నాడు.

"అదేం...ఆయన వూరంతా అప్పులు చేసి మరీ చనిపోయేడా?" అమాయకంగా అడిగాడు అప్పలకొండ.

—ఎమ్ ఎస్ వి. దేవేందర్ (విజయవాడ)



### స్లోగన్

"ఇప్పుడు మంత్రిగారు 'స్లోగన్' ఇస్తారు" మైక్ ముందుకొచ్చి చెప్పాడు సుబ్బారావు

స్లోగన్ వల్ల లాభమేముంది? స్పీడ్ గన్నే ఇవ్వమనండి .." సభికుల్లోంచి వెంటనే అరిచారు ఎవరో.

—వి మల్లికార్జునరావు (తెనాలి)

## 5 శాప వృత్తాంతం

"ముని శాపం అనుభవించక తప్పదు" అని తలడించుకున్నాడు దేవేంద్రుడు.

"అంతా ఈశ్వర సంకల్పం" అన్నాడు నారదుడు.

గంభ గంభీరవదనయై "ఆముని ఎవరు? ఆ శాపంబెట్టిన" అని అడిగింది,

నారదుడు ఆమెను నిశ్శబ్దంగా వుండమని హెచ్చరించి తన కరచేతిలో గంభకు ఆశాప వృత్తాంత దృశ్యములను చూపెట్టేడు.

ఆమె చూపిన గాధ ఇది.

ఒకప్పుడు అవని భూలోకంలో సుధాకరుడను మహర్షి సురాధిపతి అయ్యే ప్రమాదం గుర్తించి నారదముని సూచన ననుసరించి ఆ మహర్షి తపసును ధ్వంసం చెయ మని, ఆ ఏవ్వలో అప్సరసలందరిలోనూ ఆరితేరిన తిలోత్తమను దేవేంద్రుడు నియమించేడు. సుధాకరుని ప్రియసఖి అయిన స్వర్ణ రూపం దాల్చి, అతని తపశ్శక్తికి మెచ్చి మృత్యు దేవత కరుణించి తనకి పునర్జీవనం ప్రసాదించిందని చెప్పి అతనితో కాపరం పెట్టింది. తపోభంగోద్యమం విజయోన్ముఖమైంది. అతని తపశ్శక్తి రెండున్నర కిలో గ్రాములకు దిగజారిపోయింది పైగా మృత్యువు ఆసన్నమైంది. విధి బలీయం. సరిగ్గా ఆ సమయానికి సుధాకర్ కి మత్తు వొదిలి తిలోత్తమంటే మోహమొత్తి ఆమె నిజ వ్యరూపం గ్రహించి "ఓసీ మాయావీ! నీ మోహపాశంతో నా కళ్ళు కప్పి నన్ను తపోభ్రష్టుణ్ణి చేసినందుకు ప్రతిఫలంగా నువ్వు మోహావేశంలో భూలోకంలో...." అని శాప వచనము పూర్తి కాకుండానే తపశ్శక్తితో బాటు ఆయుర్దాయాన్ని కూడా కోల్పోయేడు.

కుయ్యో మొర్రో అంటూ తిలోత్తమ ఇంద్రుడి దగ్గరికి పరిగెత్తుకొచ్చింది. కాల నిర్ణయం చెయ్యకుండా, విమోచన మార్గం చెప్పకుండా శాపాఘాయిత్యం చేసిన మునీశ్వరుణ్ణేవణ్ణీ ఇంతవరకూ తన సర్వీసులో చూడలేదని మనంబున చింతించుచూ ఇంద్రుడు

"మరేమీ ఫర్వాలేదు. భూలోకంలో కొన్నాళ్ళుండి మళ్ళీ తిరిగొచ్చెయొచ్చు పైగా నారదుడు కూడా ఈ శాపంలో వాటావుంది. అంచేత నారదుడు నీకు తోడుగా వస్తాడు" అన్నాడు ఇంద్రుడు.

"కొన్నాళ్ళంటే ఎన్నాళ్ళు?" అడిగింది తిలోత్తమ.

ఆ ముని మనస్సులో ఎన్నాళ్ళుందో అన్నాళ్ళు. భూలోకవాసులు అల్పాయుష్కులు. ఏ వంద మూడేళ్ళో పద్నాలుగేళ్ళో కంటే వాళ్ళకి నోరు రాదు. అది మన కాలమానంలో కొన్ని ఘడియలు" అని ఇంద్రుడు ధైర్యం చెప్పేడు.

భూలోకులు తమోరజో గుణ పీడితులు. కామాంధులు..."

"భయపడకు. నీ అమృతత్వానికి నిత్యనూతన యౌవన కన్యాత్వానికి ప్రమాదము రాకుండా అదృశ్యము దుర్భేద్యము అయిన అద్భుత కవచాన్ని ప్రసాదిస్తాను" అని ఇంద్రుడు హామీ ఇచ్చేడు.

కాలకర్మ కారణ కర్తవ్యముల ననుసరించి ఆ శాప ఫలం అనుభవించవల్సిన తరుణం ఆసన్నమైంది ఆ శాప ప్రభావం వల్లనే తిలోత్తమలో ఇటువంటి చిత్త చాంచల్యం కలిగింది". అని చెప్పి నారదుడు తన అరచెయ్యి తుడిచేసుకున్నాడు

మర్నాటి ఉదయం నవరత్న ఖచిత స్ఫటిక శిలపై కూర్చుని, పాల సముద్రంలో కాళ్ళు పెట్టి అలల తెరలపై తేలియాడు పాలనురుగును పాదములతో సొగసుగా, గాలిలోకి జిమ్ముతూ ఆలోచనా నిమగ్నురాలైన తిలోత్తమ, నారాయణ నామము వినగానే వచ్చినవాడు నారదుడని గ్రహించి. అతనివైపు తిరగకుండానే నమస్కరించి "నిజంగా భూలోక వాసులలో అన్నిరకాల భోగభాగ్యాలూ వివేక విజ్ఞానాలూ, అందచందాలూ వున్నాయా?" అని అడిగింది.

వాట్నితో బాటు కష్టం, నష్టం, దుఃఖం, దారిద్ర్యం. మరణం కూడా వుంటాయి" అన్నాడు నారదుడు.

"అవి లేకనే ఇక్కడ జీవితం పేలవంగా వుంది. ఇక్కడ అందరికీ ఏం కావలిస్తే అవి సంకల్ప మాత్రంచేత లభిస్తాయి. అందరూ శుద్ధ సాత్వికులు. అందరూ ఆనందంగా వుంటారు. ఇక్కడ కోరికలేదు. ఆందోళన లేదు భయంలేదు. ఇంతమందిలోనూ ఇక్కడ నేనూ ఒక్కర్తిని. నాకో ప్రత్యేకత ఏముంది? ఈ అభేదత్వాన్నీ సమానత్వాన్నీ నేను భరించలేను. ఈ నాకం నుంచి బయటపడాలి నేను".



అంది తిలోత్తమ. ఇదంతా శాప ప్రభావమే అని గ్రహించేడు నారదుడు

"బిడ్డా! తిలోత్తమా! త్రిలోకసుందరివైన నీకీమనోవ్యధ సహజమే నువ్వే భూలోకంలో వుంటె .."

"నా జన్మకంత అదృష్టంకూడానా! విన్న చిత్రప్రదర్శనలో ఆ కథానాయిక ఓ సామాన్య సుందరయినప్పటికీ అందరి దృష్టీ. అందరి అభిమానం, అందరి సానుభూతి ఆమెపైనే. కష్టాలకాఠిన్యంతో బండబారి. కన్నీటి కారుణ్యంలో కరిగి ఆనంద మాధుర్యంతో మధించబడ్డ ఆమె జీవితం ధన్యమైంది. ఆమె తన ప్రియుని గాఢ పరిష్వంగణంకోసం పొందే పరితాపంలో ఆమె జీవితం చరితార్థమైంది" అంది కళ్ళు తుడుచుకుంటూ

"పరిష్వంగణమంటే గుర్తొచ్చింది. అనుభవం అభిరుచిలేని పోటక బ్రహ్మచారిని పైగా మతిమరుపు ఆ బాపతులే ననుకుంటాను భూలోకవాసులు స్వర్గవాసులనమ్మని నాకిచ్చేరు. నీకు నచ్చితే నువ్వే పుచ్చుకో". అంటూ యిటీవల శతజాత్రోత్సవం జరుపుకుంటున్న కొన్ని మళయాళ చిత్రాలలోని శృంగార సన్నివేశాల తాలూకు స్టిల్సు నారదుడు తిలోత్తమ కందించేడు

## 6 భూలోకయాత్ర

తెలుగు చలనచిత్రరంగంలో ఇటీవల విప్లవాత్మకమైన చిత్రాలుతీసి విజయం సాధించిన కీర్తి డెరెక్టర్ కళాధర్‌కి దక్కింది. వరప్రసాద్, జయశీల అనే కొత్త జంటతో కళాధర్ పోచంపాడు ప్రాజెక్ట్ ప్రాంతంలో ఫిల్మ్ షూటింగ్‌లో నిమగ్నుడై వున్నాడు ఆ సన్నివేశంలో బంజారా గరల్స్ చేత రక్షించబడి హీరోయిన్ తనపైపు చేతులు జాచుకుని పరిగెత్తుకొస్తున్న హీరో చేతులో వాలి మూర్ఛపోవాలి చుట్టూ చేరిన బంజారా గాల్స్ ఆనందంతో చప్పట్లు కొడుతూ గంతులేస్తారు

షాట్ బ్రహ్మాండంగా వొచ్చేది కాని ఆఖరి క్షణంలో "సుధాకర్" అని కేకవేసిన బంజారా గర్ల్‌కేసి చూసిన వరప్రసాద్ కించిత్ పూర్వజన్మ వాసనవెయ్యగానే "స్వర్ణా" అంటూ హీరోయిన్ చేతుల్లో వాలి మూర్ఛపోయేడు

డైరెక్టర్ కంగారుగావెళ్ళి జరిగిందంతా చూసి, విని "హూ యీజ్ దిస్ గర్ల్ వాటీజ్ దిస్ న్యూసెన్స్" అంటూ బంజారాగర్ల్ వేషంలోవున్న తిలోత్తమ కేసి కళ్ళురిమి చూశాడు. "హూ యీజ్ దిస్ గర్ల్ వాటీజ్ దిస్ న్యూసెన్స్" అన్న డైలాగుని సరిగ్గా డైరెక్టర్ స్వరంలోనె రిపీట్ చేసి చిరునవ్వు నవ్వింది తిలోత్తమ. "ఎవరో యీ మాయలాడి! ఏం మత్తుమందు జల్లిందో దీనికేసి చూడగానె ఈయన మూర్ఛపోయాడు" అంది హీరోయిన్.

అలాగే అభినయిస్తూ ఆ హీరోయిన్ గొంతునే అనుకరిస్తూ టేప్‌రికార్డర్‌లాగ పలికింది తిలోత్తమ. కళాధర్ కళ్ళు గిరున తిరిగేయి అక్కడవున్న వుత్తరాది కెమెరామేన్ "తుమ్‌కోన్ హో! యహ్ క్యాకామ్ హై! హటో హటో" అంటూ తిలోత్తమని హేండ్ కెమేరాతో గెంటేడు. మళ్ళీ అదే స్వరంతో అదే డైలాగ్ చెప్పి అతని చేతిలో వున్న కెమేరాతో అతన్నే గెంటేటప్పటికి పదడుగుల దూరంలో వెల్లకిత్తులా పడ్డాడు.

ఇంతలో తేరుకున్న డైరెక్టర్ కళాధర్ తిలోత్తమ ధారణాశక్తికి ధ్వని అనుకరణకి, అభినయానికి ఆశ్చర్యపడి క్లోజప్‌లోచూస్తూ "నువ్వెవరమ్మా! చదువుకున్నదానిలా వున్నావు ఇన్ని భాషలు మాట్లాడుతున్నావు. ఇట్టే స్వరాలు మారుస్తున్నావు"! అన్నాడు. తిలోత్తమ మళ్ళీ ఆ డైలాగ్ అందుకునేలోగా, ఆమె తండ్రి వేషంలో వున్న నారదుడు" దొరా! ఇది నా బిడ్డే. గింతప్పణ్ణుంచీ ఓరేం మాటాడినా గిట్టనె అంటది. భాష సంజాయించుకోదు" అన్నాడు తిలోత్తమ నోరు తనచేత్తో మూసి వుంచి.

డైరెక్టర్ వాళ్ళిద్దర్నీ సాయంత్రం గెస్ట్ హవుస్‌కి రమ్మన్నాడు. అక్కడ ఓ టేప్ రికార్డర్ పెట్టి ఓ పాట తిలోత్తమకి వినిపించి అలా పాడగలవా అని అడిగేడు. తక్షణం పాటంతా తూచతప్పకుండా అంతకంటే బాగా



### ఎగస్ట్రా

"ఈ రూమ్‌లో ఏవీ లేవా! బీర్.... జిన్.... బ్రాండీ.. సోడా... ఎట్‌సెటా.... ఎట్‌సెట్రా!" అడిగాడు దర్శకుడు నిర్మాతని.


వెంటనే గదిలోకి ఇద్దరు ఆడవాళ్ళు వచ్చారు.

"వీళ్లెవరు!" అడిగాడు దర్శకుడు

"మీరుఎట్‌సెట్రాలు కావాలన్నారుగా. అవి దొరకలా. అంచేత ఎగస్ట్రాలని పంపాను" చెప్పాడు నిర్మాత.

—పి. బాల్‌రాజ్ (సికింద్రాబాద్)

డబ్బురొట్టెలు




–మల్లిక్

## స్నేహలత

• చెం...

వయస్సు 25సం పుస్తక పఠనం సినిమాలు చూడడం. హాబీలు. 364 సాహిద్‌నగర్ భువనేశ్వర్-751007

• బి ఆర్ హెచ్. విమ్మి

చదువు ఇంటర్. వయసు 22 సం పత్రికలు చదవడం సినిమాలు చూడటం, బులిబులి వాయిదలీం. కలం స్నేహం హాబీలు రీటు గార్మెంట్స్ 308 డెమండ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగాం (ఈస్ట్) బొంబాయి-63.

• జి శ్రీనివాసులు

వయసు 18సం. చదువు ఎస్.ఎస్.సి కలం స్నేహం చేయడం. సన్నాఫ్ జి సత్యనారాయణ ఇంటి నె. 3-5-131/34 లాల్‌బహదూర్ నగర్ జమ్మిగడ్డ సూర్యాపేట-508213.

• యం. ఎస్. సాలమన్

హాకీ క్రికెట్ ఆటలు ఆడటం, లలితగీతాలు పాడటం సినిమాలు చూసి వాటి అభిప్రాయాలు సేకరించటం ఉత్తరాలు వ్రాయటం, అడ్రస్సు: కేరాఫ్ యం. ఎస్. సంజీవరావు. బి బ్లాక్ గలహాము 132 రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్-3.

• యం. జయకుమార్

వయస్సు 16 సం. లు. ఇంటర్ కలం స్నేహం పత్రికా పఠనం. క్రికెట్ కామెంటరీ వినడం అభిరుచులు. ఇంటి నెం. 14-25. బీబీపేట్ 503125

• ఎ సురేంద్ర

ఇంజనీరింగ్ మొదటి సం॥ వయస్సు 19 సం॥లు కలం స్నేహం చిత్రలేఖనం చదరంగం, స్టాంపుల సేకరణ హాబీలు ఇంటి నెం 1-1-750/3/బి గాంధీనగర్. మ్యాబాకారం. హైదరాబాద్-500380

• యం. భరణి

వయస్సు 21 సం॥లు. చదువు ఎలక్ట్రికల్స్ డిప్లమా మూడో సంవత్సరం చదరంగం. సినిమాలు స్టాంపుల సేకరణ చిత్రలేఖనం అభిరుచులు రూం నెం-71 ప్రభుత్వ సాంకేతిక కళాశాల వసతి గృహం మాసాబ్‌ట్యాంక్, హైదరాబాద్-48

• డి. శ్రీనివాసులు

వయస్సు 18 సం॥లు బి.ఎస్సీ. రెండో సంవత్సరం. కవితలు వ్రాయడం, కలం స్నేహం. ప్రకృతి ఆరాధన, స్టాంపుల సేకరణ హాబీలు. సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, బి క్యాంపు. కర్నూలు.

• ఎస్. ఉపేందర్

ఇంటర్. వయసు 18 సం॥లు. కారమ్స్ ఆడడం, స్టాంపుల సేకరణ. పత్రికా పఠనం హాబీలు కేరాఫ్ ఎస్. రామయ్య. ఇంటి నెం 3-4-23, జనగాం-506175. వరంగల్ జిల్లా.

• జి వెంకటేశ్వరరావు

ఇంటర్ వయస్సు 19 సం॥లు. కలం స్నేహం, చిత్రలేఖనం, పుస్తకాలు చదవడం హాబీలు సన్నాఫ్ జి నరసింహమూర్తి, హైస్కూలు దగ్గర అంబాజీపేట. అమలాపురం తాలూకా, తూ॥ గోదావరి జిల్లా

• బి వీణామాధురి

ఇంటర్. వయస్సు 17 సం॥లు. రేడియో వినడం, నవలా పఠనం అభిరుచులు కేరాఫ్ బి. శివరామిరెడ్డి కంట్రాక్టర్. ఆర్ ఎస్. కొండాపురం పోస్ట్ కడప జిల్లా.

• వి. ఎల్. దేవరాజులు

వయస్సు 20 సం॥లు చదువు ఎస్ ఎస్ సి. క్రికెట్ ఆడడం కామెంట్రీ వినడం, పుస్తక పఠనం, కలం స్నేహం అభిరుచులు. విజయలక్ష్మి మెడికల్ స్టోర్స్. అరగొండ-517129. చిత్తూరు జిల్లా.

• కె సింహారెడ్డి

ఐ. టి. ఐ. వయస్సు 20 సం॥ కలం స్నేహం, సినిమాలు చూడడం కవితలు రాయడం అభిరుచులు. ఇంటి నెం-2-2-1105/8. తిలక్‌నగర్, హైదరాబాద్-44

• ఎన్. గురురాజ

వయస్సు 23 సం॥లు. టైలర్. సినిమాలు చూడడం, పత్రికా పఠనం దోర్నకల్ పోస్ట్. బళ్లారి జిల్లా 583123

---

పాడింది హీరోయిన్ చేత డాన్స్ చేయించి అలాగే డాన్స్ చెయ్యమన్నాడు. బ్రహ్మాండంగా చేసింది. ఆమెని ఆ బంజారా డ్రెస్ తీసేసి సాదా చీర జాకెట్ మేకప్‌లో గమ్మన్నాడు. వొచ్చింది. చూసేడు. "భళిరా ఎన్నడు జారె నీభువికి రంభా రాగిణీ రత్నమేఖలయో.." అనుకున్నాడు.

### 7 పాపవిమోచనం

కట్టుబట్టలతో అవతరించిన తిలోత్తమను కాసు ఖర్చు లేకుండా సుధాకర్ గాంధర్వ వివాహం చేసుకున్నాడు. కట్నాలూ కానుకలూ, కులం గోత్రం సాంప్రదాయం అంటూ సుధాకర్ తల్లితండ్రులూ బంధుమిత్రులూ ఈ పెళ్ళి రద్దు చెయ్యడానికి ప్రయత్నించేరు. నారదుడి సలహామీద ఓ శుభముహూర్తాన యిద్దరూ రిజిస్టర్డ్ మేరేజ్ చేసుకుని అందరినోరూ మూయించేరు. శశాధర్ వాళ్ళిద్దర్నీ హీరో హీరోయిన్లుగా బుక్ చేసి రెండు ఫిల్ములు తీసేడు రెండూ బాక్సాఫీస్ హిట్స్ అయ్యేయి. తర్వాత అరవం, కన్నడం మళయాళం హిందీ పిక్చర్స్‌లో కూడా బుక్ అయ్యేరు. ఆవిధంగా ఇరవై పిక్చర్స్‌లో ఏక్ట్ చెయ్యడంతో డబ్బు కుప్పలు తిప్పలుగా వొచ్చిపడింది.

కాని విశ్రాంతి విరామం ఆనందం దూరమయ్యేయి. ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు, ఇన్‌కంటేక్స్‌వాళ్ళూ, నలుపూ తెలుపూ మంత్రగాళ్ళు భల్లూకాల్లాగ పట్టుకుని వాళ్ళ మనశ్శాంతిని కబళించేటప్పటికి తిలోత్తమకి ఈ జీవితంమీద విసుగూ విరక్తీ కలిగేయి. నారదుడి ప్రబోధనలవల్ల సుధాకర్ కూడా ధనార్జనాకీర్తి దాహంకంటే సంతృప్తి మనశ్శాంతి ముఖ్యమని గ్రహించేడు. పూర్వజన్మస్మృతితో బాటు పశ్చాత్తాపంకూడా అతని హృదయంలో చోటుచేసుకున్నాయి.

కొత్త కాంట్రాక్టులు సంతకంపెట్టడం మానేసి, తర్వాత చూస్తామని వాయిదావేస్తూ కొత్తవాళ్ళకి అవకాశమివ్వమని ప్రబోధిస్తూ కొన్నాళ్ళు కాలం గడిపేరు. తమ ఆస్తిపాస్తులన్నీ పేదసాదలకు ఉదారంగా దానంచేసి, నారదుడి సలహా సహకారాలతో ఓ మంచి రోజు చూసుకుని ఛార్టర్డ్ ప్లేన్ ఎక్కి హైజాక్ చేసి సరాసరి త్రిశంకు స్వర్గంచేరి అక్కణ్ణుంచి ప్లేన్‌ని క్షేమంగా భూలోకానికి పంపిస్తూ పైలట్‌ని సన్మానించి ఆశీర్వదించి వీడ్కోలిచ్చేరు. త్రిశంకు స్వర్గంనుంచి ఇంద్రుడు పంపిన పుష్పక విమానంమీద స్వర్గం చేరుకున్నారు.

ఇదీ సంక్షిప్తంగా ఆకాశ పత్రాల్లోవున్న పురాణగాధ ఆవిధంగా నారదుడికీ తిలోత్తమకి శాపవిమోచనం అయింది. ఈ కధ చదివినవారూ విన్నవారూ పాపభారాన్ని తగ్గించుకుంటారనీ, ఈ దివ్యగాధలోని అమరసందేశం పరకట్నాలవల్ల మొగాడు నరకబాధలనుభవిస్తాడని కాబట్టి, ఆ సందేశాన్ని వంటబట్టించుకుని సంస్కారంతో వైవాహిక జీవితాన్ని యిహ లోకంలో గడిపినవారు స్వర్గలోకప్రాప్తిపొంది తరిస్తారనీ ఆకాశ పత్రాల్లో రాయబడివుంది. *